నారద
వర్తమాన సమాచారం
జాతీయ తెలుగు దిన పత్రిక

నారద వర్తమాన సమాచారం :ప్రతినిధి

పల్నాడు జిల్లా ,

శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి కేటాయించిన విధులపై పూర్తి అవగాహన ఉండాలి* కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్

సాధారణ ఎన్నికల నేపథ్యంలో పిఓలు , ఏపీఓలు, సెక్టార్ అధికారులు , రూట్ ఆఫీసర్లు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్ పేర్కొన్నారు . స్థానిక భువనచంద్ర టౌన్హాల్లో జరిగిన సాధారణ ఎన్నికలపై పిఓలు , ఏపీఓలు, సెక్టార్ అధికారులు , రూట్ ఆఫీసర్లుకు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్ పాల్గొన్నారు .

ఈ సందర్భంగా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్ మాట్లాడుతూ ఎన్నికల కోసం పిఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులు , రూట్ ఆఫీసర్లుకు కేటాయించిన విధులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని , ఎన్నికల్లో పిఓలు , ఏపీఓల పాత్ర ఎంతో కీలకమన్నారు . శిక్షణలో అందించే ప్రతి అంశంపై పూర్తి స్పష్టతతో తెలుసుకొని ఉండాలన్నారు . సజావుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు . ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కేటాయించిన విధులను నిర్వర్తించాలని సూచించారు .ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం అందజేసిన పిపిటి -హాండ్ బుక్ పూర్తిగా చదివి అర్థం చేసుకుని , ఈవీఎం మిషన్లలో బాలెట్ యూనిట్ , వివి ప్యాడ్ , కంట్రోల్ యూనిట్ అనుసంధాన ప్రక్రియ , పోలింగ్ డే రోజు మాక్ పోల్ ప్రక్రియ , ముఖ్యంగా పలు పత్రాలు నింపే విధానం గూర్చి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు . చాలా మంది అధికారులు ఇది వరకు ఎన్నో ఎలక్షన్ విధులు చేశాం అనే నిర్లక్ష్యం చూపవద్దని , ప్రతి సారి ఈసీఐ కొత్త కొత్త మార్గదర్శకాలు రూపొందిస్తున్నదని వివరించారు . ఎలాంటి సందేహాలు ఎదురైనా నోట్ చేసుకుని పై అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు .

మాక్ పోల్ నిర్వహణ , ఈవీఎం ఆపరేట్ చేయడం, ప్రిసైడింగ్ అధికారుల విధులు , బాధ్యతలను.. ప్రీ పోల్ , పోలింగ్ దాని తర్వాత చేయాల్సిన పనులను నిబంధనలను సంపూర్ణంగా వివరించారు . అదే విధంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై ప్రిసైడింగ్ అధికారులు చేయవలసినవి, చేయకూడనివి స్పష్టంగా వివరించారు . ఈ కార్యక్రమంలో ఆర్వో , పిఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులు , రూట్ ఆఫీసర్లు , తదితరులు పాల్గొన్నారు .

సాధారణ ఎన్నికల నేపథ్యంలో పిఓలు , ఏపీఓలు, సెక్టార్ అధికారులు , రూట్ ఆఫీసర్లు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ :లోతేటి శివశంకర్ : | 1

నారద
వర్తమాన సమాచారం
జాతీయ తెలుగు దిన పత్రిక

సాధారణ ఎన్నికల నేపథ్యంలో పిఓలు , ఏపీఓలు, సెక్టార్ అధికారులు , రూట్ ఆఫీసర్లు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ :లోతేటి శివశంకర్ : | 2